31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 17 మార్చి 2026 పేజీలు : 8

## బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు

### జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 16 :** బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటూన్నామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 14 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్టపరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

**జగిత్యాల జిల్లా రాజకీయాల్లో** భారీ మార్పులకు దారితీసే పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో కీలక నాయకుడిగా కొనసాగిన మాజీ మంత్రి, సీనియర్ నేత టీ. జీవన్ రెడ్డి రాజకీయ ప్రయాణం కొత్త మలుపు తిరగబోతుందనే చర్చలు తీవ్రంగా సాగుతున్నాయి. వచ్చే మార్చి 25న బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్ రావు సమక్షంలో జీవన్ రెడ్డి గులాబీ కండువా కప్పుకునే అవకాశముందని రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది.ఈ వార్త ఒక్కటే జగిత్యాల రాజకీయాల్లో పెద్ద ప్రకంపనలు సృష్టిస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల తర్వాత జరిగిన పరిణామాలు, ముఖ్యంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పార్టీ మార్పు, కాంగ్రెస్‌లో ఏర్పడిన అంతర్గత విభేదాలు... ఇవన్నీ ఇప్పుడు జీవన్ రెడ్డి నిర్ణయానికి కారణాలుగా చర్చకు వస్తున్నాయి.

(కాలగిరి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్)

- మాజీ మంత్రి టీ. జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లోకి?
- కాంగ్రెస్‌కు గుడ్‌బై సంకేతాలు
- 25న కేసీఆర్ లేదా కేటీఆర్ సమక్షంలో చేరిక





# జగిత్యాలలో... రాజకీయ భూకంపం

**సంజయ్‌కుమార్ ఫిరాయింపుతో మొదలైన రాజకీయ ఉద్రిక్తత**

2023 అసెంబ్లీ ఎన్నికల్లో జగిత్యాల నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా గెలిచిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ తరువాత కాంగ్రెస్ పార్టీలో చేరడం స్థానిక రాజకీయాల్లో పెద్ద సంచలనంగా మారింది. ఈ పరిణామం కాంగ్రెస్‌లో అంతర్గత సమీకరణాలను పూర్తిగా మార్చేసింది. జగిత్యాలలో ఇప్పటికే బలమైన స్థాయిలో ఉన్న మాజీ మంత్రి టీ. జీవన్ రెడ్డి వర్గానికి ఇది పెద్ద దెబ్బగా మారింది. సంజయ్ కుమార్ కాంగ్రెస్‌లో చేరిన తర్వాత పార్టీ అధిష్టానం అతనికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం జీవన్ రెడ్డి వర్గంలో తీవ్ర అసంతృప్తిని కలిగించింది. టిక్కెట్లు, స్థానిక సంస్థల పదవులు, పార్టీ కార్యక్రమాల్లో ప్రాధాన్యత... అన్నింటిలోనూ సంజయ్‌కుమార్ వర్గానికే ఆధిక్యం లభించిందనే భావన జీవన్ రెడ్డి అనుచరుల్లో బలంగా వ్యక్తమైంది. ఇది క్రమంగా రాజకీయ విభేదాలకు దారి తీసింది.

**మున్సిపల్ ఎన్నికలు... అసంతృప్తికి చివరి అంకం**

ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికలు ఈ అసంతృప్తిని మరింత బహిర్గతం చేశాయి. జగిత్యాల మున్సిపల్ కౌన్సిల్‌లో టిక్కెట్ల కేటాయింపులో సంజయ్ కుమార్ వర్గానికి అత్యధిక ప్రాధాన్యత లభించింది. ఇదే కాకుండా చైర్‌పర్సన్ పదవి కూడా సంజయ్ కుమార్ వర్గానికి వెళ్లడం జీవన్ రెడ్డి వర్గంలో తీవ్ర ఆవేదనకు కారణమైంది. పార్టీకి నాలుగు దశాబ్దాలుగా సేవలు అందించిన నేతకు ఇలాంటి పరిస్థితి ఎదురవడం అనుచరులను కలచివేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో జీవన్ రెడ్డి పలుమార్లు పార్టీ హైకమాండ్ దృష్టికి సమస్యలను తీసుకెళ్లినట్లు సమాచారం. అయితే సమస్యకు సరైన పరిష్కారం లభించకపోవడంతో ఆయన తన రాజకీయ భవిష్యత్‌పై పునరాలోచన ప్రారంభించినట్లు తెలుస్తోంది.

**బీఆర్ఎస్‌తో చర్చలు... గులాబీ కండువా సంకేతాలు**

రాజకీయ వర్గాల్లో వస్తున్న -2లో

### జోష్ నింపిన అల్ఫోర్స్ ఫెస్ట్ యాక్ట్

# వార్షికోత్సవ వేడుకలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 16 :** విద్యార్థులకు ఏకాగ్రతతో పాటు విశాల పట్ల విస్తృత అవగాహన అవసరమని మరియు సమాజంలో చక్కటి పేరు ప్రఖ్యాతలతో ఉండాలని మల్యాల సీఐ నీలం రవి, అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డిలు అన్నారు. సోమవారం స్థానిక రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఫెస్ట్ యాక్ట్ పేరుతో నిర్వహించినటువంటి పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు అన్ని విధాలుగా ప్రోత్సాహం అందించడం చాలా స్ఫూర్తిదాయకమన్నారు. వారి యొక్క బోధన పద్ధతులు యావత్ తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శమని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. ముఖ్యంగా విద్యార్థుల శ్రేయస్సుతై సమాజాభివృద్ధికై కృషి చేస్తున్న నరేందర్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గది 36 సంవత్సరాలుగా దిగ్విజయంగా విద్యను అందిస్తున్నామని, విద్యార్థుల శ్రేయస్సుకై అనేక ప్రణాళికను రూపొందిస్తూ అమలుపరుస్తూ తెలంగాణ రాష్ట్రానికే వన్నెతెస్తున్నామని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. అల్ఫోర్స్ రాష్ట్రంలో ఒక బ్రాండ్ ట్రెండ్ గా మారిందని హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల ప్రదర్శించినటువంటి పలు నృత్యాలు, ఆలపించిన పాటలు చాలా ఆకర్షింప చేశాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు

# ప్రారంభించాలి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 16:** మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని, రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ నుండి మాజీ మంత్రి జీవన్ రెడ్డి రైతులతో కలిసి ర్యాలీగా కలెక్టరేట్ కు తరలివెళ్లారు. అనంతరం రైతులతో కలిసి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రజావాణి లో అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టి.జీవన్ రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల జిల్లా లో సుమారు 50 వేల ఎకరాల్లో రైతులు మొక్కజొన్న సాగుచేస్తున్నారని, వరికి ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న సాగు చేస్తున్నారని, మొక్క జొన్న రైతులు వన్య ప్రాణుల బెడద, ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొని పంట సాగు చేస్తున్నారన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు లో జాప్యంతో రైతులకు కనీస మద్దతు దర రూ.2400 దక్కడం లేదని, ఏటా ఈదురుగాలులు, వడగళ్ల వానతో మొక్కజొన్న రైతులు పంట నష్టపోతున్నారన్నారు. రాష్ట్రంలో పంటల బీమా పథకం అమలులో లేకపోవడంతో పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వమే పరిహారం అందజేయాలని, మొక్కజొన్న రైతులు ఎకరానికి 30 వేలు పెట్టుబడి పెట్టి సాగు చేస్తున్నారన్నారు. పంట చేతికి వచ్చిన కొనుగోలు కేంద్రాల ఏర్పాటు పై ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోవడంతో -2లో

## జాతీయ రహదారి 563 నిర్మాణం పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**




**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చి 16 :** కరీంనగర్ జిల్లా మీదుగా వెళుతున్న జాతీయ రహదారి 563 నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు.భారత జాతీయ రహదారి సంస్థ, వరంగల్ ప్రాజెక్ట్ సంచాలకులు భరద్వాజ్, రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, ఇతర అధికారులతో జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా సమావేశం నిర్వహించారు. కరీంనగర్ జిల్లా మీదుగా వెళుతున్న జాతీయ రహదారి 563 నిర్మాణానికి సంబంధించి పెండింగ్లో ఉన్న అంశాలను గురించి చర్చించారు. ఈ సందర్భంగా పిడి భరద్వాజ్ పలు విషయాలు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వరంగల్ నుండి కరీంనగర్ వరకు 89 శాతం పనులు పూర్తయ్యాయని, ఈ ఏడాది జూలై 31 లోగా నిర్మాణం పూర్తి చేసేందుకు లక్ష్యం నిర్దేశించామని తెలిపారు. భారత జాతీయ రహదారి సంస్థ, రెవిన్యూ అధికారులు సమన్వయంతో భూసేకరణ తదితర సమస్యలన్నింటిని త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. దాదాపు 90 శాతం పనులు పూర్తయినందున మిగిలిన పనుల్లో వేగం పెంచాలని అన్నారు. ఇందుకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో రెవెన్యూ, నేషనల్ హైవే అథారిటీ అధికారులు పాల్గొన్నారు.

**కొత్తపల్లి-హుస్నాబాద్ రహదారి నిర్మాణంపై సమీక్ష**

కొత్తపల్లి-చిగురుమామిడి,చిగురుమామిడి-హుస్నాబాద్ నాలుగు వరుసల రహదారి నిర్మాణ పనుల పురోగతిపై రోడ్లు,భవనాలశాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సమీక్షించారు.రెవెన్యూ,పంచాయతీ, రోడ్లు భవనాల శాఖ, విద్యుత్ అధికారులు సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకొని భూ సేకరణ, ఎలక్ట్రిక్ స్తంభాల తొలగింపు,పునర్నిర్మాణం తదితర అంశాలపై చర్చించాలని ఆదేశించారు.

## జడ్పిహెచ్ఎస్‌లో విద్యార్థులకు స్టీల్ ప్లేట్ల పంపిణీ




**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, మార్చి 16 :** హుజూరాబాద్ మండలంలోని సిర్సపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో చదువుతున్న 52 మంది విద్యార్థులకు గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ స్టీల్ ప్లేట్లను సోమవారం అందజేసింది. ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ గారి చేతులమీదుగా విద్యార్థులకు ప్లేట్లను అందించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ మధురమమ్మ ట్రస్ట్ వారు ప్రతి ఏడాది ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందించడం, మధ్యాహ్న భోజనం చేయుటకు స్టీల్ ప్లేట్లు అందించడం, టాలెంట్ టెస్టులు నిర్వహించి బహుమతులు అందించడం వంటి కార్యక్రమాలు చేస్తోందని గుర్తు చేసారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ ను అభినందించారు. ఆయన మాట్లాడుతూ 2011 విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందిస్తున్నానని, 2014 సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేయుటకు స్టీల్ ప్లేట్లు అందించడం గణితము సైన్స్ లలో టాలెంట్ టెస్టులు నిర్వహించి బహుమతులు ఇవ్వడం, డిక్షనరీలు పంపిణీ చేయడం, అనాథ విద్యార్థులకు నోటు బుక్స్ ఇవ్వడం, 2017 నుండి తమ మాతృమూర్తి కీ. శే మధురమ్మ జ్ఞాపకార్థం మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి సమాజంలోని పేద వృద్ధ మహిళలకు చీరలు పంపిణీ చేయడం, ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం, వృద్ధాశ్రమంలో వృద్ధులు వికలాంగులకు వస్త్రాలు అందించడం, విద్యార్థులకు ఉద్యోగాల కోసం మెటీరియల్ అందించడం, పేదలకు ఆర్థిక సాయం చేస్తున్నట్లు తెలిపారు.

# అత్యుత్తమ విద్య బోధనకు కేరాఫ్‌గా తీర్చిదిద్దండి

**-అత్యుత్తమ విద్యా బోధనకు కేరాఫ్ అడ్రస్‌గా మహాత్మజ్యోతిబాపూలే గురుకులాన్ని తీర్చిదిద్దాలి**

**-జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మార్చి 16 :** అత్యుత్తమ విద్యను బోధించాలని మంచి ఫలితాలు సాధించి గురుకులాన్ని టాప్ లో నిలబెట్టాలని పేర్కొన్నారు.తిమ్మాపూర్ లోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల బాలికల పాఠశాల జిల్లా కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా.. మెనూ ప్రకారం టిఫిన్ లంచ్ పెడుతున్నారా.. విద్యాబోధన ఎలా ఉంది.. వసతులు సౌకర్యాలు అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అన్ని బాగున్నాయని విద్యార్థులకు సమాధానం ఇచ్చారు. అనంతరం స్టాఫ్ రూము, వాష్రూమ్స్ వంటగది స్టోర్ రూమ్ డార్మెటరీ గదులను పరిశీలించారు. స్టోర్ రూమ్ లో బియ్యము పప్పులు ఇతర సామాగ్రిని పర్యవేక్షించారు. సామాగ్రికి సంబంధించిన ఎక్స్పైరీ డేట్ ను తరచు చూడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు .అత్యుత్తమ విద్యను బోధించాలని మంచి ఫలితాలు సాధించేలా విద్యార్థులకు తర్ఫీదు ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా గురుకులంలో చేపట్టిన మోడ్రన్ కిచెన్ ఆధునికరణ పరులను పరిశీలించారు.గురుకులంలో విద్యార్థులు ఇబ్బందులు పడకుండా చూడాలని వసతుల కల్పన..మెనూ ప్రకారం భోజనం కల్పించే విషయంలో అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.తాగునీటి సమస్య రాకుండా ఎప్పటికప్పుడు అధికారులు ప్రత్యక్ష పర్యవేక్షణ జరపాలని సూచించారు. గురుకులంలో ఏమైనా పెండింగ్ పనులు ఉంటే వెంటనే పూర్తి చేయాలని పేర్కొన్నారు.శానిటేషన్ సమస్త తలెత్తకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. గురుకులంలో కోతుల బెడద ఉందని వాటి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ జిల్లా కలెక్టర్ ను కోరారు. దీనికి స్పందించిన కలెక్టర్ కోతుల బెడద నివారణకు తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.గురుకులం అభివృద్ధి.. విద్యా బోధన.. ఇతర అంశాలపై అంశాలపై అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, స్థానిక గురుకుల ప్రిన్సిపాల్ సరిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో రాజకీయ భూకంపం

**మొదటి పేజీ తరువాయి...** సమాచారం ప్రకారం జీవన్ రెడ్డి ఇప్పటికే బీఆర్ఎస్ నాయకత్వంతో సంప్రదింపులు జరిపినట్లు ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో ఆయన చర్చలు జరిపినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. హైదరాబాద్‌లో జరిగిన ఈ సమావేశాలు తరువాత ఎర్రవెల్లి ఫామ్‌హౌస్‌లో కూడా చర్చలు జరిగాయని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ఈ చర్చల అనంతరం జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరికకు సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. వచ్చే మార్చి 25న జగిత్యాల పట్టణంలోని బండారి గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో భారీ సభ ఏర్పాటు చేసి, కేసీఆర్ సమక్షంలో జీవన్ రెడ్డి చేరిక జరగనున్నట్లు స్థానిక నాయకులు చెబుతున్నారు.

**సోషల్ మీడియాలో స్పష్టమైన సంకేతాలు....**

జీవన్ రెడ్డి అనుచరులు ఇప్పటికే సోషల్ మీడియాలో తమ ప్రొఫైల్ చిత్రాలను మార్చడం, గులాబీ రంగు పోస్టర్లు పెట్టడం వంటి చర్యలు ప్రారంభించారు. ఇది పార్టీ మార్పుకు స్పష్టమైన సంకేతంగా రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ముఖ్యంగా యువ కార్యకర్తలు బీఆర్ఎస్ జెండాలు, గులాబీ కండువాలతో ప్రచారం ప్రారంభించడంతో ఈ వార్తకు మరింత బలం చేకూరుతోంది.

**న్యూస్ ఛానల్స్‌లో కూడా ఇదే చర్చ**

ఈ పరిణామం ఇప్పటికే పలు టెలివిజన్ ఛానల్స్ మరియు యూట్యూబ్ మీడియాల్లో ప్రధాన చర్చగా మారింది. పలు తెలుగు టీవీ చానల్స్ ఇటీవల ప్రసారం చేసిన బ్రేకింగ్ న్యూస్‌లో జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరే అవకాశాలు ఉన్నట్లు పేర్కొంది. కొన్ని వీడియోల్లో "కేసీఆర్ హామీతో జీవన్ రెడ్డి గులాబీ కండువా కప్పుకోబోతున్నారు" అనే వ్యాఖ్యలు కూడా వినిపిస్తున్నాయి.

నాలుగు దశాబ్దాల కాంగ్రెస్ ప్రయాణం

టీ. జీవన్ రెడ్డి తెలంగాణ రాజకీయాల్లో అనుభవజ్ఞుడైన నాయకుడు. నాలుగు దశాబ్దాలకు పైగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ జిల్లా రాజకీయాల్లో బలమైన నాయకుడిగా ఎదిగారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆయన మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. గ్రామీణ స్థాయిలో బలమైన క్యాడర్, వ్యక్తిగత అనుబంధం, ప్రజలతో నేరుగా మమేకమయ్యే శైలి... ఇవన్నీ ఆయనకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చాయి. జగిత్యాల నియోజకవర్గంలో ఆయనకు ఇప్పటికీ బలమైన రాజకీయ ఆధారం ఉంది.

**బీఆర్ఎస్‌కు కొత్త బలం?**

జీవన్ రెడ్డి నిజంగా బీఆర్ఎస్‌లో చేరితే ఉత్తర తెలంగాణలో ఆ పార్టీకి కొత్త బలం లభించే అవకాశం ఉంది. జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి వంటి ప్రాంతాల్లో ఆయనకు ఉన్న రాజకీయ ప్రభావం బీఆర్ఎస్‌కు అనుకూలంగా మారవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రత్యేకంగా కాంగ్రెస్‌లో ఉన్న అసంతృప్తి నాయకులు కూడా ఈ పరిణామం తర్వాత తమ భవిష్యత్‌పై ఆలోచించే అవకాశముందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

**కాంగ్రెస్‌కు పెద్ద ఎదురుదెబ్బ?**

మరోవైపు ఈ పరిణామం కాంగ్రెస్ పార్టీకి పెద్ద ఎదురుదెబ్బగా మారవచ్చు. ముఖ్యంగా ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల తర్వాత అసంతృప్తి బహిర్గతం కావడం పార్టీ అంతర్గత పరిస్థితులను ప్రశ్నార్థకంగా మారుస్తోంది. పార్టీలో సీనియర్ నాయకుల అసంతృప్తి పెరుగుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. ఈ పరిస్థితి కొనసాగితే భవిష్యత్‌లో మరిన్ని రాజకీయ మార్పులు చోటు చేసుకునే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

**తెలంగాణ రాజకీయాల్లో మరో మలుపు**

తెలంగాణ రాజకీయాల్లో గత కొన్నేళ్లుగా పార్టీ మార్పులు, ఫిరాయింపులు, అసంతృప్తి రాజకీయాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో జీవన్ రెడ్డి నిర్ణయం మరో కీలక మలుపుగా మారవచ్చు. ముఖ్యంగా కేసీఆర్ సమక్షంలో జరిగే ఈ చేరిక భారీ రాజకీయ సందేశాన్ని పంపే అవకాశం ఉంది. జగిత్యాల నుంచి ప్రారంభమయ్యే ఈ రాజకీయ పరిణామం తెలంగాణ వ్యాప్తంగా ప్రభావం చూపుతుందా అనే ప్రశ్నకు సమాధానం వచ్చే రోజుల్లో తెలుస్తుంది. మార్చి 25న జగిత్యాలలో జరిగే సభ ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. కేసీఆర్ హాజరైతే ఈ చేరిక మరింత భారీగా జరిగి రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీయడం ఖాయం. తెలంగాణ రాజకీయ రంగస్థలం మరోసారి 'గులాబీ' రంగులో మునిగిపోతుందా? లేక ఇది కేవలం రాజకీయ ప్రచారమేనా? అన్న ప్రశ్నలకు సమాధానం రాబోయే రోజుల్లో వెల్లడి కానుంది.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు....

**మొదటి పేజీ తరువాయి...** కొనుగోలు కేంద్రాల ఏర్పాటు జాప్యంతో రైతులకు కనీస మద్దతు ధర పొందలేకపోతున్నారని, ప్రతి క్వింటాల్ పై రైతు రూ.500 చొప్పున సుమారు 30 క్వింటాళ్లకు ఎకరానికి సుమారు 15000 నష్టపోతున్నారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో వై ఎస్ రాజశేఖర్ రెడ్డి మార్కెఫెడ్ ఆద్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారనీ గుర్తు చేశారు. పంట సాగు చేసే సమయంలోనే పరిమితి లేకుండా రైతులకు భరోసా కల్పించేలా రైతు భరోసా పంట సాగు చేపట్టేందుకు రైతు భరోసా నిధులు విడుదల చేయాలన్నారు. కనీస మద్దతు ధర కల్పించడంతోపాటు కోతుల బెడద నివారించేందుకు చర్యలు చేపట్టాలని, గతంలో మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలు నిర్వహించిన చోట ఉగాది పండుగ నుండి మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

**-స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 16 :** ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజగౌడ్ అధికారులను అదేశించారు .సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు,వినతులను



ఆర్డీఓలతో కలిసి స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజగౌడ్ మాట్లాడు తూ పలు సమస్యల పరిష్కారం కోరు తూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 57 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వినోద్ స్మారక చలి వేంద్రం ప్రారంభం

**-వేసవిలో ప్రజల దాహం తీర్చేందుకు వినోద్ స్మారక చలి వేంద్రం ఏర్పాటు**
**-వినోద్ సేవాభావం ఆదర్శంగా కొనసాగిస్తామని స్నేహితుల ప్రతిజ్ఞ**




**చురకలు ప్రతినిధి కోరుట్ల మార్చి 16 :** మనుషులు సజీవంగా ఉన్నప్పుడే పట్టించుకోని ఈ రోజుల్లో అకాల మరణం చెందిన ఆప్త మిత్రుడి జ్ఞాపకార్థం స్నేహితులు వేసవి కాలంలో ప్రయాణికుల దాహం తీర్చేందుకు చలి వేంద్రం ఏర్పాటు చేసి ఔదార్యాన్ని చాటుకున్నారు. వినోద్ సేవాభావం ఆదర్శంగా కడదాకా కొనసాగిస్తామని వారు సోమవారం ప్రతిజ్ఞ చేశారు.వివరాల్లోకి వెళితే కోరుట్ల పట్టణానికి చెందిన మారుపాక వినోద్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందారు. ప్రతి రోజు ఏదో ఒక మంచి కార్యక్రమంలో పాల్గొనే వినోద్ మార్గంలోనే నడవాలని ఆయన స్నేహితులు నిర్ణయించుకున్నారు అదే స్పూర్తితో ఈ వేసవి కాలంలో ప్రయాణించే ప్రతి ఒక్కరికి చల్లని మంచినీరు అందించాలనే సంకల్పంతో కోరుట్ల పట్టణంలోని పాత మున్సిపల్ మీ సేవ కేంద్రం ఎదుట వినోద్ స్మారకార్థం చలి వేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ చలి వేంద్రాన్ని వినోద్ తండ్రి రాజన్న కరకమలములచే ప్రారంభించారు. ఎప్పుడూ కుటుంబానికి తోడుగా ఉంటామని స్నేహితులు భరోసా ఇచ్చారు ఇకముందు కూడా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడతామని వారు ప్రతిజ్ఞ చేశారు మనిషి బ్రతికి ఉన్నప్పుడే పట్టించుకోని ఈ రోజుల్లో మరణించిన వినోద్ స్మారకార్థం చలి వేంద్రం ఏర్పాటు చేసిన మిత్రబృందాన్ని కోరుట్ల పట్టణ ప్రజలు అభినందిస్తున్నారు.

# పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి

**-రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవీంధర్**

**చురకలు విలేకరి, రాయికల్, మార్చి 16 :** రాయికల్ పట్టణం పరిశు భ్రంగా ఉంచేందుకు పారిశుద్ధ్య నిర్వహణ,తాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు మున్సిపల్ చైర్మన్ కట్కం రవీంధర్ పేర్కొన్నారు. సోమవారం రాయికల్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ మొదటి పాలకవర్గ సమావేశం, 2026 -27 సంవత్సర వార్షిక బడ్జెట్ సమావేశం నిర్వహించారు.పట్టణములోని అన్ని వార్డులలో అమృత్ ప్రాజెక్టు నీటి సరఫరా సంబంధిత పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని, సి. సి. రోడ్ల మరమ్మత్తులు పనులను తొందరగా పరిష్కరించాలని పలువురు కౌన్సిలర్లు కోరినారు.ఇట్టి సమావేశంలో (12) అంశాలకుగాను (11)అంశాలు ఏకగ్రీవంగా తీర్మానించనైనది.టేబుల్ ఎజెండాగా (3)అంశాలను ప్రతి పాదించగా హాజరైన సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించి తీర్మానించారు. రాయికల్ పురపాలక సంఘము యొక్క 2026-27 సం॥వార్షిక బడ్జెట్ మొత్తం రూ॥28.68కోట్ల రూపాయలతో తయారు చేసిన బడ్జెట్ కౌన్సిల్ ఏక గ్రీవంగా ఆమోదించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గౌరవ కౌన్సిల్ సభ్యులు అందరూ పరస్పరం సహకరించుకుంటూ రాయికల్ మున్సిపాలిటీ యొక్క ఆదాయమును పెంచుతూ పట్టణములో మెరుగైన పారిశుద్ధ్యం, పట్టణ ప్రజలకు అవసరమైన మౌళిక సదుపాయాలను




సమకూర్చుకుని పట్టణాన్ని మరింత అభివృద్ధి పరచుటలో ముందుంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సి పల్ కమీషనర్ కీర్తి నాగరాజు,వైస్-చైర్పర్సన్ తురగ సౌజన్య,1వ వార్డు కౌన్సిలర్తోపారపు ప్రశాంతి,3వ వార్డు కౌన్సిలర్ భుక్యారాకేష్ నాయక్, 5వ వార్డు కౌన్సిలర్ కూనారపు మానస,6వ వార్డు కౌన్సిలర్ వేముల మౌనిక, 8వ వార్డు కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్, 9వ వార్డు కౌన్సిలర్ మహేశ్వరి బత్తిని ,10వవార్డు కౌన్సిలర్ మచ్చ గంగలక్ష్మి ,11వ వార్డు కౌన్సిలర్ పుర్రె శ్రీధర్, 12వ వార్డు కౌన్సిలర్ కల్లెడ చిన్న ధర్మపురి,మున్సిపల్ మేనేజర్ వెంకటి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# తూము నుంచి నీటిని విడుదల చేయాలి

**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, మార్చి 16 :** మండలంలోని రంగారావుపేట్ గ్రామ పరిధిలో గల పంట పొలాలకు నీటిని విడుదల చేయాలనీ సోమవారం రైతులు ఇరిగేషన్ డిఈ కు వినతిపత్రం



అందజేశారు .ప్రస్తుత ఎండ తీవ్రతకు పంట పొలాలకు నీటి ఎద్దడి ఏర్పాడుతుందని చెరువు ఆయకట్టు పరిధిలో ఉన్న పంట పొలాలకు తుము ద్వారా నీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. ఇందులో ఏఈ అనురాగ్, సర్పంచ్ గుర్రం బాలరాజ్,ఉపసర్పంచ్ కేశవేణి పెద్ద రాజన్న, గ్రామఅభివృద్ధి కమిటీ చైర్మన్ సుధావేణి రాజు,దశరథం పాల్గొన్నారు.

## శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే



**చురకలు ప్రతినిధి, జగిత్యాల,మార్చి 16 :** ప్రభుత్వ కౌన్సిల్ చైర్మన్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ కవితా రెడ్డిని సోమవారం హైదరాబాద్‌లోని వారి వారి కార్యాలయంలో ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి,జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ లు మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా డాక్టర్ కవితా రెడ్డికి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## మంత్రి అడ్లూరిని పరామర్శించిన ఎమ్మెల్యే



**చురకలు ప్రతినిధి, జగిత్యాల,మార్చి 16 :** రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ తీవ్ర జ్వరంతో బాధపడుతూ యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ఉండగా వారిని సోమవారం జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకొని త్వరగా కోలుకొని ప్రజాసేవ చేయాలని ఆకాంక్షించారు.

## రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపిక



**చురకలు విలేకరి, జగిత్యాల,మార్చి 16 :** ఈ నెల 20 నుండి 22 వరకు హైదరాబాద్ వాక్సన్ యూనివర్సిటీలో జరగనున్న రాష్ట్రస్థాయి జూనియర్స్ బాస్కెట్‌బాల్ పోటీలకు జగిత్యాల ధరూర్‌లోని మౌంట్ కార్మెల్ హైస్కూల్ కు చెందిన జి.శివాని ఎంపికైంది.ఈ సందర్భంగా విద్యార్థినిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ జ్యోతిస్మరియ,సిస్టర్స్ రెజిన,లిల్లీ,రాణి, వ్యాయామ ఉపాధ్యాయులు చేని మంగ,పులి విజ్ఞాన్,కందుకూరి సామంత్, ఇల్లందుల హరీష్, ఉపాధ్యాయులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## పశువులకు గాలికుంటు నివారణ ఉచిత టీకాలు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 16 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం చెగ్యాం గ్రామంలో సోమవారం 48 ఆవులు, ఎద్దులు, 32 గేదెలకు ప్రభుత్వ ఉచిత గాలికుంటు నివారణ టీకాలు వేసినట్లు ప్రాథమిక పశు వైద్యాధికారిని శ్రీప్రియ తెలిపారు. అలాగే ఎండపల్లి మండలం శానబండ గ్రామంలో 43ఆవులు,ఎద్దులు 26 గేదెలకు టీకాలు వేశారు. రైతులు ప్రభుత్వ ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని పశువులకు టీకాలు ఇప్పించి గాలికుంటు వ్యాది నుండి పశువులను కాపాడు కోవాలని వైద్యాధికారి సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, రైతులు, పాల్గొన్నారు.

# తెలుగు కవిత్వానికి జాతీయ కిరీటం

**-నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య పురస్కారం**
**-రెప్పవాల్చని చూపు.. సామాజిక చైతన్యపు తీర్పు: 'అనిమేష'**



రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్,
కాలమిస్ట్...9440595494

తెలుగు సాహిత్య యవనికపై తన అక్షర ముద్రతో తెలంగాణ మట్టి వాసనలను, సామాజిక చైతన్యాన్ని దిగంతాలకు వ్యాపింప జేసిన అక్షర తపస్వి డాక్టర్ నందిని సిధారెడ్డి. ఆయన రచించిన "అనిమేష" కవితా సంపుటికి 2025 సంవత్సరానికి గాను కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం లభించడం కేవలం ఒక వ్యక్తికి దక్కిన గౌరవం కాదు, ఇది తెలుగు భాషా సౌందర్యానికి, ముఖ్యంగా తెలంగాణ అస్తిత్వ స్పృహకు దక్కిన జాతీయ స్థాయి గుర్తింపు. సుమారు ఐదు దశాబ్దాల సుదీర్ఘ సాహిత్య ప్రస్థానంలో కవిగా, విమర్శకుడిగా,ఉద్యమకారుడిగా, అధ్యాపకుడిగా ఆయన పోషించిన పాత్ర అద్వితీయం.1955 జూన్ 12న ఉమ్మడి మెదక్ జిల్లాలోని బందారం గ్రామంలో జన్మించిన సిధారెడ్డి గారి ప్రయాణం సామాన్యమైనది కాదు. సిద్దిపేట డిగ్రీ కళాశాల నుండి ఉస్మానియా విశ్వవిద్యాలయం వరకు సాగిన ఆయన విద్యాభ్యాసం ఆయనలోని వైచారిక పరిణతికి బలమైన పునాదులు వేసింది. "ఆధునిక తెలుగు కవిత్వంలో సూర్య ప్రతీక" అనే అంశంపై ఎం.ఫిల్, అలాగే "ఆధునిక కవిత్వం–వాస్తవికత–అధివాస్తవికత (Surrealism)" అనే అంశంపై ఆయన చేసిన పరిశోధనలు నేటికీ తెలుగు సాహిత్య విమర్శలో ప్రామాణిక గ్రంథాలుగా నిలిచి పోయాయి."అనిమేష" అనే పదానికి తాత్వికార్థంలో 'రెప్పవాల్చని చూపు' అని అర్థం.ఈ సంపుటిలోని కవితలు అన్నీ ఒక రకంగా సమాజంపై కవి విసిరిన నిశితమైన చూపులే.ఆధునిక సమాజం లో మనిషి తన ఉనికిని కోల్పోతున్న వేళ, యాంత్రిక జీవనంలో పడి మానవీయ సంబంధాలను విస్మరిస్తున్న తరుణంలో,సిధారెడ్డి తన కవిత్వంతో మేల్కొలుపు పాడారు.ఈ గ్రంథంలో మనిషి అంతర్మథనం,ప్రాంతీయ చైతన్యం,పర్యావరణ స్పృహ,మరియు ప్రపంచీకరణ కలిగించిన విధ్వంసం వంటి బహుముఖీన అంశాలను ఆయన అత్యంత ప్రతిభావంతంగా విశ్లేషించారు.తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆయన రాసిన "నాగేటి చాల్లల్ల నా తెలంగాణ"వంటి పాటలు ఎంతటి ఉద్వేగాన్ని రగిల్చాయో, ఈ "అనిమేష"లోని కవితలు అంతే నిశ్శబ్దంగా లోతైన ఆలోచనలను రేకెత్తిస్తాయి.కేంద్ర సాహిత్య అకాడమీ ఎంపిక ప్రక్రియలో నిపుణుల కమిటీ ఈ గ్రంథంలోని భాషా పటిమను, వస్తు వైవిధ్యాన్ని ఏకగ్రీవంగా కొనియాడడం విశేషం. సాధారణంగా గడిచిన ఐదేళ్లలో వెలువడిన ఉత్తమ రచనలను పరిగణన లోకి తీసుకునే ఈ పురస్కార ప్రక్రియలో,అనిమేషలోని తాత్విక లోతు ఇతర రచనల కంటే భిన్నంగా నిలిచింది.నందిని సిధారెడ్డి శైలిలో ఒక విలక్షణమైన సౌమ్యత ఉంటుంది, కానీ అది అంతే వాడియైన సామాజిక విమర్శను మోసుకెళ్తుంది."అనిమేష"లో ఆయన వాడిన ప్రతీకలు,రూపకాలు సామాన్య పాఠకుడికి సైతం చేరువయ్యేలా సరళంగా ఉంటూనే, మేధావులను సైతం ఆలోచింపజేసే గంభీరతను కలిగి ఉంటాయి. ముఖ్యంగా తెలంగాణ మాండలికంలోని సహజత్వాన్ని అక్షరబద్ధం చేస్తూనే, దానిని సార్వజనీన సాహిత్య గౌరవంతో ముడిపెట్టడంలో ఆయన సఫలీ కృతులయ్యారు.గ్రామీణ జీవన చిత్రణలో మట్టి గొంతుకను వినిపించడమే కాకుండా,పట్టణీకరణ వల్ల ఏర్పడిన సామాజిక అసమతౌల్యాన్ని ఆయన నిశితంగా ప్రశ్నించారు.ఈ సంపుటిలో పేర్కొన్న"రెప్పవేయని చూపుతో లోకాన్ని చదువుతూ..అక్షరం అక్షరంలో అన్వేషణని నింపుతూ..కనిపించని గాయాలకు కవిత్వమే మందుగా.. అనిమేషమై సాగుతుంది నా ఈ జీవన యాత్ర!"అన్న పంక్తులు ఆయన సాహిత్య జీవన సర్వస్వాన్ని ప్రతిబింబిస్తాయి.ఇక్కడ కవిత్వం కేవలం అలౌకికానందం కోసం కాదు, అది సమాజంలోని గాయాలకు చికిత్స చేసే సాధనం.సాంస్కృతిక రంగంలో ఆయన చేసిన సేవలు అపారం.తెలంగాణ సాహిత్య అకాడమీకి తొలి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టినప్పుడు, నిద్రాణమై ఉన్న ఎందరో కవులను, రచయితలను వెలుగులోకి తీసుకువచ్చారు. పాఠ్యపుస్తకాల రూపకల్పనలో తెలంగాణ భాషకు, చరిత్రకు సముచిత స్థానం కల్పించడంలో ఆయన చూపిన పట్టుదల అక్షర యజ్ఞమే అని చెప్పాలి. కవిగా 'భూమి స్వప్నం','సంభాషణ', 'ప్రాణహిత' వంటి రచనలతో తనదైన ముద్ర వేసిన ఆయనకు, 'అనిమేష' ఒక శిఖరాగ్ర గౌరవంగా నిలిచింది. ఈ పురస్కారం ద్వారా లభించే లక్ష రూపాయల నగదు,కాంస్య ఫలకం కంటే,దేశవ్యాప్త సాహిత్య వేదికపై తెలుగు కవిత్వ పతాకం రెపరెపలాడడం తెలుగువారందరికీ గర్వకారణం. ముఖ్యంగా తెలంగాణ అస్తిత్వ ఉద్యమ నేపథ్యం నుండి వచ్చిన ఒక కవికి ఈ స్థాయి గౌరవం దక్కడం,ఆ ప్రాంతపు పోరాట పటిమకు,సాహిత్య సంపన్నతకు లభించిన నీరాజనం.ముగింపుగా చెప్పాలంటే,అనిమేష కేవలం ఒక కవితా సంపుటి కాదు,అది ఒక కాలపు రికార్డు. మారుతున్న ప్రపంచంలో మనిషి తన మూలాలను వెతుక్కునే ప్రక్రియలో ఈ గ్రంథం ఒక దిక్సూచిలా పనిచేస్తుంది. నందిని సిధారెడ్డి గారి అలుపెరగని అక్షర యాత్రలో 'అనిమేష' ఒక సమున్నత ఘట్టం.ఈ పురస్కారం భవిష్యత్తు తరాల కవులకు ఒక ప్రేరణగా నిలుస్తుంది.ప్రాంతీయతను ప్రేమిస్తూనే సార్వజనీనతను ఎలా అందుకోవాలో,సంప్రదాయాన్ని గౌరవిస్తూనే ఆధునికతను ఎలా ఆలింగనం చేసుకోవాలో ఈ సంపుటి నేర్పుతుంది.తెలుగు సాహిత్య గౌరవాన్ని జాతీయ పీఠంపై నిలిపిన డాక్టర్ నందిని సిధారెడ్డికి ఈ పురస్కారం దక్కడం సమంజసం,సముచితం. ఆయన కలం నుండి మరిన్ని మేలిమి రచనలు వెలువడాలని,తెలుగు సాహిత్య సుగంధాలు దిశదిశలా వ్యాపించాలని ఆకాంక్షించడం మనందరి బాధ్యత.

## ఎస్ఆర్ఐ బోర్డు చేసి నిధులు కేటాయించాలి



**చురకలు ప్రతినిధి,జగిత్యాల, మార్చి 16 :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎస్ఆర్ఐ బోర్డు చేసి నిధులు కేటాయించాలని ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ అధ్యక్షుడు బత్తిని రాజా గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్కలు స్పందించి ఎన్ఆర్ఐబోర్డు ఏర్పాటుపై స్పష్టమైన ప్రకటన చేసి నిధులు కేటాయించాలన్నారు. ప్రస్తుతం ఉన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఎన్ఆర్ఐ బోర్డు ఏర్పాటు కీలకమని, గల్ఫ్ లో మృతి చెందిన వారి కుటుంబాలకు అందిస్తున్న రూ.5లక్షల ప్రోసిడింగ్ లు బడ్జెట్ లేకపోవడంతో మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బి మహేష్,ఎన్ రవీందర్,వి ప్రభాకర,జి ప్రవీణ్ కె.వినీత్,ఎం కొమురయ్య, గల్ఫ్ కార్మికులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి




**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 16 :** ఉద్యోగులకు సీపీఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలనీ జగిత్యాల జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు క్యారంగుల అరుణ ప్రభుత్వాన్ని కోరారు.తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాస్య నాయక్,ప్రధాన కార్య దర్శి ఖాదర్ బిన్‌హాసన్, సమావేశంలో జగిత్యాల జిల్లా ఉద్యోగుల సమస్యలను అరుణ ప్రస్తావించారు. ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ పిఆర్సీ, కరువు భత్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. పెద్ద సంఖ్యలో ఉద్యోగ ఖాళీలతో ప్రస్తుతం పనిచేస్తున్న వారిపై పని భారం పడుతున్నందున ఖాళీగా ఉన్న నాల్గవ తరగతి ఉద్యోగాలను భర్తీ చేయాలనీ అరుణ కోరారు. ఉద్యోగుల కోసం కేంద్ర సంఘం తీసుకుంటున్న నిర్ణయాలను అరుణ ప్రశంశించారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి నారాయణ,కోశాధికారి సతీష్ కుమార్, టౌన్ కార్యదర్శి భాగ్య,రాజేశం, సభ్యులు పాల్గొన్నారు.

## ముస్లిం రంజాన్ తోపా పంపిణీ



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (16) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని బర్దిపూర్ గ్రామంలో సోమవారం.రంజాన్ పండుగ సందర్భంగా ప్రభుత్వం అందచేస్తున్న రంజాన్ తోపాను, కిట్లను ముస్లిం సోదరులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంగం సాగర్, ఉప సర్పంచ్ భీంకర్ అఖిలేష్,సికిందర్, వహీద్, హుస్సేన్, అజీమ్, సాయి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలలకు విద్యార్థుల ఎంపిక పోటీలు

**చురకలు, విలేఖరి,వెల్గటూర్,మార్చి 16 :** తెలంగాణ క్రీడా పాఠశాలలు కరీంనగర్,హకీంపేట,ఆదిలాబాద్‌లో 2026-27 విద్యా సంవ త్సరానికి 4వ తరగతి ప్రవేశాల కోసం ఆన్లైన్‌లో దరఖాస్తులు చేసుకున్న విద్యార్థినీ, విద్యార్థు లకు ఈనెల 17న,మండల కేంద్రం వెల్గటూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 9:30 గంటల నుండిఎంపిక పరీక్షలు నిర్వహించబ డతాయని మండల విద్యాధికారి బి, ప్రభాకర్ తెలిపారు.ఈ పోటిల్లో 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్,స్టాండింగ్ బ్రాడ్ జంప్, 6ఐ10 షటిల్ రన్, వర్టికల్ జంప్, ఫ్లెక్సి బిలిటీ టెస్ట్,మెడిసిన్ బాల్ త్రో,800 మీటర్ల రన్,లు ఉంటాయని,దీనికి విద్యార్థు లు, ఆధార్ కార్డ్,బోనఫైడ్ సర్టిఫికెట్, డేట్ అఫ్ బర్త్,పాస్పోర్ట్ సైజ్ ఫొటోస్ 5,క్యాస్ట్ సర్టిఫికెట్‌లు వెంట తీసుకు రావాలని తెలిపారు.పూర్తి వివరాల కోసం పీ,డీ రాజ్ కుమార్ 7337096642,పీడీ మహేష్ 8897073240 సెల్ ఫోన్ ద్వారా సంప్రదించవచ్చునని ఎంఈఓ స్పష్టం చేశారు.

## వడదెబ్బ మృతులకు పరిహారంకు ఉత్తర్వులు

**చురకలు విలేకరి,జగిత్యాల,మార్చి 16 :** వేసవిలో వడ దెబ్బ ప్రమాదం పొంచి ఉంటుంది.రాష్ట్ర ప్రభుత్వం వడ దెబ్బను ప్రత్యేక విపత్తు కింద గుర్తించి రూ.4లక్షల పరిహారంను అందించడానికి ఉత్తర్వులు జారీ చేసింది.ఈ పరి హారం ఎలా పొందాలో వివరాలను తెలంగాణ రెవిన్యూ ఉద్యోగుల సర్వీసుల అసోసియేషన్ జగిత్యాల మాజీ అధ్యక్షులు,ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాలజిల్లా అధ్యక్షులు హరి అశోక్‌కుమార్ ఇలా వివరించారు.వ్యక్తి మృతి చెందితే వివరాలను సంబందించిన తహసీల్దార్ కార్యాలయంలో తెలియజేయాలి .తహసీల్దార్, ప్రభుత్వ వైద్యాధికారి,పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ ఆయా వ్యక్తి మృతి పై విచారణ జరుపుతారు.తహసీల్దార్, వైద్యాధికారి,ఎస్.ఐ,లువేర్వేరగా పరిశీలిలన రిపోర్టులను రూపొందిస్తారు.భాధితుల దరఖాస్తుతో పాటు అధికారుల రిపోర్టుల ను తహసీల్దార్ కలెక్టర్ కు పంపిస్తారు.కలెక్టర్ రిపోర్టులను పరిశీలించి వడదెబ్బ తోనే మృతి చెందినట్లయితే మృతుని కుటుంబానికి రూ.4లక్షల పరిహారంను అందజేస్తారు.

## కళ్యాణ మండప నిర్మాణానికి 10లక్షల విరాళం



**చురకలు విలేకరి,ధర్మపురి,మార్చి 16 :** పట్టణ పద్మశాలిసేవా సంఘంలో నూతనంగా నిర్మించబోయే కళ్యాణమండప నిర్మాణానికి ప్రభుత్వం తరుపున నిధులు రాగా పూర్తి నిర్మాణానికి కొంత ఆర్థికంగా అవసరం ఉండగా పట్టణ పద్మశాలి సేవాసంఘం అధ్యక్షులు,మండప నిర్మాణ కమిటీ కన్వీనర్ కొంక సుధీర్‌కుమార్ ఆధ్వర్యంలో కమిటీసభ్యులు నిర్మాణానికి సహాయం అందించాలని ధర్మపురి పట్టణానికి చెందిన భీమనాతి అశోక్‌ను కోరగా ఆయన వెంటనే స్పందించి తమ వంతుగా (10లక్షల) పదిలక్షల రూపాయలు విరాళంగా ప్రకటించారు.ఈ సందర్భంగా వారిని పట్టణ పద్మశాలి సేవా సంఘం కార్యవర్గం మరియు నిర్మాణ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో నిర్మాణ కమిటీ సభ్యులు వేముల రాజేష్,వెలగందుల బుచ్చన్న, భోగ శివ ప్రసాద్,ఆసం శంకర్,వేముల రాజన్న,కట్కం రాజన్న,భోగ మల్లేష్ మరియు పద్మశాలి కుల పెద్దలు పాల్గొన్నారు.

# కరీంనగర్లో..."కరాటే రమేష్"కు ఘన సన్మానం

**-40 ఏళ్లుగా కరాటేలో ఎంతోమందికి శిక్షణనిచ్చిన రమేష్**
**-సింగాపూర్ కిట్స్‌లో విధులు నిర్వహిస్తున్న కరాటే మాస్టర్**
**-సన్మానం అందుకున్న కరాటే రమేష్‌కు పలువురి అభినందన**

**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, మార్చి 16 :** కరీంనగర్లోని ఆల్ఫోర్స్ ఈ టెక్నో స్కూల్లో ప్రారంభమైన రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో హుజురాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ సీనియర్ కరాటే మాస్టర్ ఇందుర్తి రమేష్ కుమార్ ను ఘనంగా ఆదివారం రాత్రి సన్మానించారు. కరాటే రమేష్ బాల్యం నుండే కరాటే సాధన చేసారు. 1979లో నాడు హుజురాబాద్లో కరాటే నేర్చుకున్న అతికొద్ది మందిలో రమేష్ ఒకరు. ఆనాటి ఒకినోవా మార్షల్ఆర్ట్స్



సంస్థ శిక్షకులు మాస్టర్‌సంపత్ కుమార్ వద్ద కరాటే శిక్షణ తీసుకున్నారు. అంచెలంచెలుగా కరాటేలో రాణిస్తూ.. 1987లో బ్లాక్ బెల్ట్ సాధించారు. గత 40 ఏళ్లుగా హుజురాబాద్ ప్రాంతంలో ఎంతోమంది విద్యార్థులకు కరాటే శిక్షణ ఇచ్చారు. జిల్లా,రాష్ట్ర, జాతీయస్థాయిలలో అనేక బహుమతులు గెలుచుకోవడమే కాకుండా ఎన్నో ప్రదర్శనలిచ్చారు. అనేక మంది ప్రముఖుల నుండి ప్రశంసలు పొందారు. 2010లో అత్యంత ప్రతిష్టాత్మకమైన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు "లైఫ్ టైం అఛీవ్మెంట్ అవార్డు" అందుకోవడం గమనార్హం. ఎన్నో జాతీయ,రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు రమేష్ కుమార్ రిఫరీగా,జడ్జిగా వ్యవహరించారు. కరాటేలో రమేష్ గుర్తింపు పొందిన దృష్యా ఆయనను ఇప్పటికి హుజురాబాద్లో..కరాటే రమేష్‌గా అందరూ పిలుస్తారు. అయన ఇంటి పేరునే కరాటేగా మలుచుకున్నారంటే.. అతిశయోక్తి కాదు. కరీంనగర్లో ప్రారంభించిన రాష్ట్రస్థాయి కరాటే పోటీలు నిర్వాహకులు,జాతీయ స్థాయి లో కరాటేలో పేరు ప్రఖ్యాతులు పొందిన "షిహాన్"సంపత్ కుమార్, వసంత్ కుమార్..రమేష్ కరాటే రంగానికి అందించిన సేవలను గుర్తించి, తెలుగు రాష్ట్రాల్లోనే ఒక సీనియర్ మాస్టర్‌గా గుర్తించి ఘనంగా సన్మానించారు. ఈ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్,ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వూట్కూరి నరేందర్ రెడ్డి తదితరులు కరాటే రమేష్‌ను ప్రత్యేకంగా అభినందించారు. గత పాతికేళ్లుగా రమేష్ సింగాపూర్ "కిట్స్" ఇంజనీరింగ్ కళాశాలలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ప్రతి ఏడాది మొదటి సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థులకు ఇండెక్స్ కార్యక్రమంలో కరాటే శిక్షణ,సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ లో శిక్షణ ఇస్తున్నారు. ఈ సందర్భంగా కరీంనగర్లో సన్మానం అందుకున్న కరాటే రమేష్‌ను మాజీ రాజ్యసభ సభ్యులు కిట్స్ చైర్మన్ కెప్టెన్ వి. లక్ష్మీకాంతరావు, మాజీ ఎమ్మెల్యే, కిట్స్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సతీష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వొడితల ఇంద్రనీల్, ప్రిన్సిపాల్ డా. కందుకూరి శంకర్ అధ్యాపకులు, సిబ్బందితో పాటు మున్సిపల్ చైర్పర్సన్ రొంటాల సుహాసిని,పూర్వ విద్యార్థులు,మిత్రులు, అయన వద్ద శిక్షణ పొందిన వారు, హుజురాబాద్‌కు చెందిన వివిధ రంగాల ప్రముఖులు అభినందిస్తున్నారు.

# బొప్పాపూర్‌లో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 16 :** ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామానికి చెందిన గుర్రం దీపికా శ్రీకాంత్,ల్యాగల నీరజా వినోద్ లు సోమవారం ఇందిరమ్మ ఇళ్ళ గృహప్రవేశాలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఎంసి చైర్మన్ షేక్ సాబేరా బేగం స్థానిక సర్పంచ్ ఇల్లందుల గీతాంజలితో కలిసి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎంసి చెర్మెన్ షేక్ సాబేరా బేగం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవెంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్ ఇళ్ళు లేని నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇళ్ళు రెండవ విడుత



మంజూరు ఇప్పించి కట్టిస్తామన్నారు. సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు నరసయ్య మాట్లాడుతూ బొప్పాపూర్ గ్రామంలో మొదటి విడుత మంజూరు అయిన ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలను లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేయాలని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు. గ్రామాభివృద్ధికి నిదులు ఇప్పించడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సత్తయ్య పంచాయతీ కార్యదర్శి సంతోష్ గ్రామ శాఖ అద్యక్షులు పద్మారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇల్లందుల శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఉపాద్యాక్షులు గౌస్ ,ఏఎంసి వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, డైరెక్టర్ లు కిష్టారెడ్డి మెండె శ్రీనివాస్ యాదవ్ నాయకులు ముష్కం దత్తాద్రిగౌడ్ , కొండపూర్ శ్రీనివాస్ రెడ్డి, బండారి బాల్ రెడ్డి మాజీ ఏఎంసి డైరెక్టర్ ల్యాగల సతీష్ రెడ్డి మిట్టపల్లి లక్ష్మన్ తదితరులు పాల్గోన్నారు. గృహప్రవేశం సందర్భంగా పాల్గొన్న అందరికి లబ్ధిదారులు స్వీట్లు తినిపించారు.

# ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**-కల్వల ప్రాజెక్ట్ గండి నిర్మాణం త్వరగా చేయాలి**

**చురకలు విలేఖరి వీణవంక మార్చి 16 :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రా రావు ఆదేశాల మేరకు వీణవంక మండల అధ్యక్షులు,బత్తిని నరేష్‌గౌడ్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ ఐ. రవి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతున్న ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, ఆసరా పెన్షన్ పెంపు,రైతులకు పూర్తిస్థాయి రుణమాఫీ,రైతు భరోసా,



కౌలు రైతులకు 12వేలు,మహిళలకు 2500 మహాలక్ష్మి పథకం,విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్,నిరుద్యోగ భృతి,లవిద్యార్థులకు స్కూటీ,వంట గ్యాస్ సబ్సిడీ,పలు హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తూ అలాగే స్థానిక కల్వల ప్రాజెక్ట్ గండి నిర్మాణం త్వరగా చేయాలని తాగునీరు సాగునీరు కు చాలా ఇబ్బంది ఏర్పడుతున్నది. మండలంలో ప్రజలకు మండలంలో ఇసుక లారీలు నడవడం వల్ల ప్రజలకు చాలా ఇబ్బంది అవుతుంది. ఆ లారీలు రాత్రి పర్మిషన్ ఇయ్యాలే డే టైంలో లారీలు నడవకుండా చూడాలని కోరుతున్నాము ప్రభుత్వ దృష్టికి తీసుకవేళ్ళాలని కోరారు. జిల్లా అధికార ప్రతినిధి సమ్మిరెడ్డి, జిల్లా కార్యదర్శి నరసింహ రాజు,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పుప్పాల రఘు, రామిడి ఆదిరెడ్డి,ముత్యాల రవీందర్,పెద్ది మల్లారెడ్డి,దాసరి భాస్కర్, ఎనగంటి శ్రీనివాస్,బొంగోని సదానందం,ఎల్లా గౌడ్,మారం తిరుపతిరెడ్డి,అప్పని కొమురయ్య,మోటం శ్రీనివాస్, దామోదర్,అశోక్, హరికృష్ణ,బాపన్న తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలపై బిజెపి అర్ధనగ్న ప్రదర్శన



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 16 :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలను అమలు చేస్తానని ఇప్పటివరకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చకపోవడంతో ఇవాళ ఎల్లారెడ్డిపేట మండల బిజెపి అధ్యక్షులు రేపాక రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో అర్ధనగ్న ప్రదర్శన ధర్నా చేపట్టి రాస్తారోకగా తరలి స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై రాహుల్ రెడ్డికి కంప్లైంట్ ఫిర్యాదును అందజేశారు. స్థానిక పాత బస్టాండ్‌లో నిరసన వ్యక్తం చేసి ప్రభుత్వంపై వ్యతిరేక నినాదాలను చేశారు. సిఐ వెంకటేష్ ,ఎస్సై రాహుల్ రెడ్డి తమ సిబ్బందితో అక్కడికి చేరుకొని వారిని ధర్నా కార్యక్రమాన్ని విరమింప చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రేపాక రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వాగ్దానాలు ఇప్పటివరకు నెరవేర్చలేదని ఆరోపించారు. రైతు బంధు, సన్న వడ్లకు బోనస్, మహిళలకు రూ. 2500, వృద్ధాప్య పెన్షన్ల పెంపు వంటి పథకాలు అమలు కాలేదని దుయ్యబట్టారు. వెంటనే ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ప్రజలతో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వైకుంఠ రథం బహుకరించిన కొడుకులు



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మార్చి 16 :** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామానికి చెందిన క్రీ.శే పాటుకుల రాజయ్య హన్మవ్వల జ్ఞాపకార్థం వారి కుమారులు చొక్కయ్య,చంద్రమౌళి,కిషన్‌లు గ్రామస్తుల సౌకర్యార్థం వైకుంఠ రథాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అనోద శ్రీనివాస్ కు వైకుంఠ రథం తాళాలు,పత్రాలు అందజేయగా, రిబ్బన్ కట్ చేసి వాహనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నీలం ఓదేలు, మాజీ ఎంపీటీసీ తొడెంగ కొమురయ్య, మాజీ ఉపసర్పంచ్ రెడ్డి తిరుపతి రెడ్డి, వార్డు సభ్యులు కిన్నెర భూమయ్య గ్రామస్తుల ముస్కు మోహన్ రెడ్డి, చింతల తిరుపతి రెడ్డి, బొజ్జ పర్శరాములు,సింగిరెడ్డి జనార్ధన్ రెడ్డి,గొల్ల లక్ష్మణ్, పార్నంది రాజు,ఆరెల్లి వీరయ్య,బిజెపి నాయకులు కిన్నెర అనీల్,వెల్ది కనుకయ్య, ఎర్రల చందు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఆర్మీ జవాన్



**చురకలు విలేఖరి వీణవంక మార్చి 16 :** వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నేరెళ్ల శ్రీరామ్ కొంతకాలం క్రితం బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో హాస్పిటల్ చికిత్స పొందుతూ దాదాపు 12 లక్షల రూపాయలు ఖర్చు చేశాడు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉండడంతో ప్రస్తుతం వైద్య ఖర్చులకు ఇబ్బంది ఏర్పడింది దీంతో విషయం తెలుసుకున్న జమ్మికుంట మండలం కొరపెల్లి గ్రామానికి చెందిన ఇండియన్ ఆర్మీ జవాన్ గుండ బోయిన రమేష్ యాదవ్ తన ఇంటికి వెళ్లి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని నేరెళ్ల శ్రీరామ్ కు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి తమ వంతు సాయంగా ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.

# ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని నిరసన





**చురకలు విలేఖరి, పెగడపల్లి, మార్చి 16 :** జగిత్యాల జిల్లాలోని పెగడపల్లి మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద భారతీయ జనతా పార్టీ పెగడపల్లి మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిరసన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన6 గ్యారంటీలను అమలు చేయాలని, రైతు భరోసా పథకంలో భాగంగా రైతులకు 15,000 ఇవ్వాలని, రైతు బోనస్ ఇవ్వాలని, మహిళలకు 2,500ఇవ్వాలని, పెన్షన్లు 4,000 ఇవ్వాలని, విద్యార్థుల ఫీజు రిఎంబర్స్మెంట్ ఇవ్వాలని, అంబేద్కర్ అభయ హస్తం కింద దళితులకు 12,000 ఇవ్వాలని, నిరుద్యోగ భృతి ఇవ్వాలని, ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు ఇవ్వాలని, కళ్యాణ లక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు తులం బంగారం ఇవ్వాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ పెగడపల్లి మండల భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తూ నిరసన తెలిపి డిప్యూటీ తహసిల్దార్కు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తోడేటి గట్టయ్య, బిజెపి నాయకులు మర్రిపల్లి సత్యం,గంగుల కొమురెల్లి, చింతకింది అనసూయ, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కాకాల సతీష్, వార్డు సభ్యులు కడారి రాజిరెడ్డి, కూన కుమార్ మండల ఉపాధ్యక్షులు కోట మల్లేశం, మండల కార్యదర్శి కడారి జనార్ధన్, బీజేవైఎం మండల అధ్యక్షులు జక్కుల హరీష్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు తడగొండ శ్రీనివాస్, శక్తి కేంద్ర ఇన్చార్జిలు శేపూరి సురేష్, కూన సాగర్, పాలోజి శ్రీరాం, బూత్ అధ్యక్షులు నిఖిల్ గౌడ్, బీరయ్య, రాజేశం, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# 6 గ్యారంటీలను అమలు చేయలేని దుస్థితిలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం

**-బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర**



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మార్చి 16 :** గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్పార్టీ అధికారం లోకి రావడానికి అడ్డగోలు హామీలు ఇచ్చిందని,ముఖ్యంగా ఆరు గ్యారంటీల ను వంద రోజుల్లో అమలు చేస్తామని ప్రజలను నమ్మించి నిలువునా మోసం చేసిందని,కాంగ్రెస్ సర్కార్ 6 గ్యారెంటీ లు ఆన్ గ్యారంటీగా మారాయని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర ఘాటుగా విమర్శించారు. బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సోమవారం రోజున బిజెపి తిమ్మాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టి,తహసిల్దార్కు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బొంతల కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్లయిన 6గ్యారంటీలను అమలు చేయలేని దౌర్భాగ్య పరిస్థితిల్లో ఉందన్నారు.నాడు అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ అడ్డగోలు హామీలు ఇచ్చి నేడు ఇచ్చిన వాగ్దానాలు, హామీలపై దాటవేత ధోరణి ప్రదర్శి స్తుందన్నారు.ముఖ్యంగా మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఒక ఫ్రీ బస్సును కల్పించి మహిళలకు ప్రతినెల రూ.2500,రూ.500 కే గ్యాస్ సిలిండర్ను ఎగ్గొట్టిందన్నారు' రైతు భరోసా"కు భరోసా లేకుండా పోయిందన్నారు.రైతు భరోసా అందించడానికి అనేక కొర్రీలు పెడుతూ రైతాంగాన్ని తీవ్రంగా మోసం చేసిందన్నారు.రైతు కూలీల రైతు భరోసాకు మంగళం పాడిందన్నారు. ప్రధానంగా ఎన్నికల సందర్భంగా మ్యానిఫెస్టోలోరూ.15వేల రైతు భరోసా అందిస్తామని ప్రకటించి రూ.12 వేలకు కుదింపు చేసి రైతాంగాన్ని తీవ్రంగా మోసం చేసిందన్నారు.యువ వికాస పథకాన్ని గాలికి వదిలేసిందన్నారు.5 లక్షల విద్యా భరోసా కార్డు ఇంటర్నే షనల్ స్కూల్స్ల ఏర్పాటు పత్తా లేకుండాపోయిందన్నారు.చేయూత " పథకానికి కాంగ్రెస్ సర్కార్ చేయించిందని,పెన్షన్లను పెంచుతామని పెన్షన్ దారులను తీవ్రంగా మోసం చేసిందన్నారు.రూ.4000 పెన్షన్ ఇవ్వడానికి హస్తం పార్టీకి చేతులు రావడం లేదని ఆయన ఘాటుగా విమర్శించారు.ఇందిరమ్మ ఇండ్లు, ఇడ్ల స్థలం ఉన్నవారికి 5లక్షల ఆర్థిక సాయం,తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటిస్థలం లను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అటకెక్కిచ్చిందన్నారు.గృహజ్యోతి పథకం కింద అర్హులైన వారికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించే స్కీంను తూతూ మంత్రంగా అమలు చేసి చేతులు దులుపుకుందన్నారు.ఆరూ గ్యారంటీలను అమలు చేయలేని కాంగ్రెస్ సర్కార్ పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని,రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా 6 గారంటీలను సక్రమంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.6గ్యారంటీల అమలు కోసం బీజేపీ ప్రజలకు అండగా నిలుస్తుందని,ఎలాంటి పోరాటానికైనా సిద్ధంగా ఉంటుందని చెప్పారు.ఆరూ గ్యారెంటీల అమలు చేసేదాకా రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని విడిచిపెట్టే ప్రసక్తి లేదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.జిల్లా నాయకులు చింతం శ్రీనివాస్,బూట్ల శ్రీనివాస్, కొయ్యడ శ్రీనివాస్,ఎర్రోజు లక్ష్మణ్ , పాశం రాఘవరెడ్డి,బోనాల మోహన్, ఓ బిసి మోర్చా మండల అధ్యక్షులు దురిశెట్టి రమేష్,ఎస్సీ మోర్చా అధ్యక్షులు ఎలుక పెల్లి స్వామి,మండల జనరల్ సెక్రెటరీ గొట్టుముక్కల తిరుపతిరెడ్డి. సీనియర్ నాయకులు వేల్పుల ఓదెలు, పబ్బతిరుపతి,సత్తయ్య కుమార్, హరిక్రిష్ణ కమెరా వెంకటేష్,అజయ్, ఈశ్వర చారి జాడి రాజు,రాఘవ రెడ్డి అమరేందర్రెడ్డి పాల్గొన్నారు.

# పాఠశాలకు కంప్యూటర్లు అందజేత



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 16 :** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 36వ డివిజన్ స్థానిక గాంధీనగర్ లోని గాంధీ పార్క్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు సోమవారం బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో లక్షా 70వేల విలువైన ఐదు కంప్యూటర్లు, నాలుగు సీసీ కెమెరాలను అందజేసారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నగర మేయర్ మహంకాళి స్వామి రిబ్బన్ కట్ చేసి సీసీ కెమెరాలను, అనంతరం ఫ్రీ ప్రైమరీ ప్లే ఏరియాను లాంఛనంగా ప్రారంభించారు. డెస్క్ టాప్ కంప్యూటర్స్ ను ఉపాధ్యాయులకు అందజేసారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రామగుండం కార్పొరేషన్ పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సహకారంతో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా మౌలిక వసతులు కల్పిస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత విద్యార్హతలు కలిగిన ఉపాధ్యాయులు బోధిస్తారని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు చక్కగా చదువుకుని ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. తాను సైతం ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకు ప్రభుత్వ విద్యాసంస్థలలోనే అభ్యసించానని గుర్తు చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో స్థానిక 36వ డివిజన్ కార్పొరేటర్ కల్వల పద్మావతి-రంజిత్, రామగుండం మండల విద్యాధికారి జింక మల్లేశం, బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ ప్రతినిధి కోలేటి సతీష్, ఇతర కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు మీర్జా ఫజల్ బేగ్, వడ్లూరి రవి, దాసరి విజయ్ కుమార్, దూళికట్ట సతీష్, జగిత్యాల మాజీ ఎంపీడీవో అల్లెంకి లింగమూర్తి, ప్రముఖ వ్యాపారవేత్త కోలేటి సంపత్, ఉపాధ్యాయులు విజయ శాంతి, సంపత్, స్వరూప్ చంద్, రమేష్, రవి, సంగీత, రమాదేవి, గోదాదేవి తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్ష పదవికి నలుగురు పోటీ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 16 :** ఈ నెల 28వ తేదీన రైతు చర్చా మండలిలో ఓటింగ్ పద్ధతిలో జరగనున్న ఎల్లారెడ్డిపేట మండల రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్ష పదవికి నాలుగు గ్రామాలకు చెందిన నలుగురు రెడ్డిలు పోటి పడుతున్నారు.ఎల్లారెడ్డిపేట మం డల రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్ష పదవికి నామినేషన్ వేయడానికి చివరి రోజన సోమవారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం నుండి వంగ శ్రీకాంత్ రెడ్డి, పదిర గ్రామం నుండి కుంభాల సుధాకర్ రెడ్డి, గొల్లపల్లి గ్రామం నుండి గోగూరి శ్రీనివాస్ రెడ్డి, బండలింగంపల్లి గ్రామం నుండి జంగ పద్మా రెడ్డిలు నామినేషన్స్ దాఖలు చేశారని కోర్ కమీటీ సభ్యులు రాగుల ఎల్లారెడ్డి జంకే ప్రవీణ్రెడ్డి జంగ ఆంజిరెడ్డిలు తెలిపారు.అధ్యక్ష పదవికి జరుగుతున్న పోటీలో ప్రధానంగా వంగ శ్రీకాంత్ రెడ్డి కుంబాల సుధాకర్ రెడ్డిల మధ్య నువ్వానేనా అన్నట్టుగా పోటీరసవత్తరంగా జరిగేఅవకాశాలు కనిపిస్తున్నాయి.

# అంగన్వాడి టీచర్ల ముందస్తూ అరెస్ట్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 16 :** సాలరీల పెంపు ఒక పూట బడి కోసము హైదరాబాద్ లోని అసంబ్లీ ముట్టడి కోసం అంగన్వాడి టీచర్లు సోమవారం వెళ్తుండగా పోలీసులు.సోమవారం ముందస్తుగా అరెస్టు చేశారు. ఇందులో కొర్రి సునీత,నేవూరి నర్మద,నల్ల నాగుల కవిత,సుంకరి బాల నర్సమ్మ, అరుణ,మల్లారం సులోచన,బుర్క కృష్ణవేణి,ఆయమ్మలు రేణుక,బోన్ల రేణుక, మంగురపు రవళి,రేసు సత్తమ్మ,అదేవిధంగా మిడ్ డే మిల్స్ వారు కూడా ఉన్నారు.

# అనాథ పిల్లలకు అండగా స్నేహితులు

**-పోతుగల్లో రూ.92,100 సుకన్య యోజనలో డిపాజిట్**



**చురకలు,విలేఖరి,ముస్తాబాద్ , మార్చ్ 16 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన అనమేని అంజయ్య ఇటీవల మృతి చెందగా, ఆయన కుటుంబానికి గ్రామ యువత అండగా నిలిచింది.అంజయ్యకు ఒక కుమారుడు,ఒక కుమార్తె ఉండగా,కుమార్తె అంగవైకల్యంతో ఉండడంతో, కుటుంబానికి భవిష్యత్తులో ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో గ్రామానికి చెందిన 2001--2002 పదో తరగతి బ్యాచ్ స్నేహితులు ముందుకు వచ్చారు.ఈ సందర్భంగా 10వ తరగతి సహపాఠులు కలిసి రూ.33,000 సేకరించగా, సీతారామాంజనేయ ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు రూ.39,100, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు రూ.20,000 అందించారు. మొత్తం రూ.92,100ను అనమేని సహస్ర తండ్రి ఆంజనేయులు పేరుపై పోస్టాఫీసులో సుకన్య సమృద్ధి యోజన పథకం కింద ఫిక్స్ డిపాజిట్ చేశారు.ఈ కార్యక్రమంలో 10వ తరగతి బ్యాచ్ సభ్యులు,ట్రాక్టర్ యూనియన్ ప్రతినిధులు, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు పాల్గొని కుటుంబానికి తమ మద్దతు తెలిపారు.

# మోకాళ్లపై సోమేశ్వర కొండెక్కిన భక్తురాలు



**చురకలు విలేకరి, మల్లాపూర్, మార్చి 16 :** మండల కేంద్రంలోని సోమేశ్వర కొండపైకి సోమవారం యువతి మోకాళ్లపై ఎక్కి తన మొక్కును తీర్చుకున్న భక్తురాలు కోరిక కోర్కెల తీర్చే సోమేశ్వరుడు తన మొక్కలు తీర్చాలని ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామానికి చెందిన భక్తురాలు పల్లెపు మనీష మోకాళ్లపై కొండెక్కి స్వామివారిని దర్శించుకొని తన మొక్కును తీర్చుకుంది.

# శ్రీ వెంకటేశ్వర స్టోన్ క్రషర్ అనుమతులు రద్దు చేయాలి

**-కొత్త క్రషర్ టెండర్లకు పర్మిషన్లు ఇవ్వొద్దు**
**-కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన పత్తిపాక గ్రామ ప్రజాప్రతినిధులు**



**చురకలు ప్రతినిధి,హనుమకొండ మార్చి 16 :** హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక గ్రామ శివారులో ఉన్న శ్రీవెంకటేశ్వర స్టోన్ క్రషర్‌వల్ల స్థానికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,దాని అనుమతులను తక్షణమే రద్దు చేయాలని జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పత్తిపాక గ్రామ ఉప సర్పంచ్,వార్డు సభ్యుల బృందం కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.క్రషర్ నుండి వెలువడుతున్న విపరీతమైన దుమ్ము, శబ్ద కాలుష్యం కారణంగా గ్రామస్తులు శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతున్నారని ప్రజాప్రతినిధులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. పర్యావరణ నిబంధనలను తుంగలో తొక్కి క్రషర్ నిర్వహిస్తున్నారని,దీనివల్ల పంట పొలాలు కూడా దెబ్బతింటున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనుమతులకు మించి తవ్వకాలు జరిపారని,బోర్ బ్లాస్టింగ్స్ వల్ల ఇండ్లు పగుల్లుపడుతున్నాయని అన్నారు. ప్రస్తుతం ఉన్న క్రషర్‌తోనే తీవ్ర సమస్యలు ఎదుర్కొంటుంటే, కొత్తగా మరో క్రషర్ ఏర్పాటుకు సన్నాహాలు జరుగటం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు.కొత్త క్రషర్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు మంజూరు చేయకూడదని కోరారు."గ్రామ ప్రజల ఆరోగ్యం,పర్యావరణ పరిరక్షణ తమకు ముఖ్యమని,నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న క్రషర్లపై చర్యలు తీసుకోవాలని,లేనిపక్షంలో గ్రామస్తులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పత్తిపాక ఉప సర్పంచ్ తుడుం రాజు,వార్డు మెంబర్లు నాలికె వీర ప్రతాప్,పోతుగంటి ప్రమీల సారయ్య,గజ్జి రాజు,అంకేశ్వరపు సాయి లక్ష్మి, కొడిమాల మహేందర్,గజ్జి రమేష్, గడ్డమీది హారతి కర్ణాకర్,చిట్టి రెడ్డి పద్మ జంగారెడ్డి, ఐరబోయిన స్వప్న రాజు, కందగట్ల ప్రవీణ్ కుమార్, తుడుం స్రవంతి రాజు,నాయకులు పెండేల కిరణ్, పోతుగంటి సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య సిబ్బంది ఆరోగ్యమే పట్టణానికి శ్రీరామరక్ష

**-మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి**



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, మర్చి 16 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన '99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య సిబ్బంది కోసం ప్రత్యేక ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, సిబ్బందికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. "పారిశుద్ధ్య సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే మన మెట్‌పల్లి పట్టణం క్లీన్‌గా ఉంటుంది. పట్టణ ఆరోగ్యం వీరి చేతుల్లోనే ఉంది కాబట్టి, వారు తమ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించకూడదని పేర్కొన్నారు. ఈ శిబిరంలో సిబ్బందికి రక్త పరీక్షలు, బిపి, మధుమేహం (షుగర్) వంటి పరీక్షలు నిర్వహించి, వైద్యుల సూచనల మేరకు అవసరమైన వారికి మందులు అందజేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఇటువంటి సౌకర్యాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలం

**చురకలు విలేకరి, మల్లాపూర్, మార్చి 16 :** అసెంబ్లీ ఎన్నికల్లో ఆరుగ్యారెంటీల హామీలను నెరవేర్చడం లో కాంగ్రెస్ సర్కార్ విఫలమైందని బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు గోపీడీ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సంబంధిత అధికారు లకు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలు కొతదశ వచ్చినప్పటికీ రైతు భరోసా అందించకపోవడం, రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ డబ్బులు అందక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఫించన్ల పెంపు,తులం బంగారం, నిరు ద్యోగ భృతి,భూ సమస్యల పరిష్కారం తదితర హామీలను ప్రభుత్వం మరిచిపోయిందని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగ్లావత్ రాజేందర్, నాయకులు ఎర్ర



లక్ష్మి,పందిరి నాగరాజు,ముష్కరి రాజ్ కుమార్ మొరపు జలపతి,ఇల్లెందుల కాంతయ్య, చారి,గజ్జి శ్రీనివాస్,ఎర్ర రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల పవిత్ర మాసం రంజాన్

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (పాలకుర్తి) మార్చి 16 :** ముస్లింల పవిత్ర మాసం రంజాన్ అని అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ బసంత్ నగర్ అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి అన్నారు. సోమవారం కన్నాల మస్జిద్లో ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కార్మిక నాయకుడు అల్ట్రాటెక్ పర్మనెంట్



యూనియన్అధ్యక్షుడు కన్నాలచైర్మన్ బయ్యపు మనోహర్ రెడ్డి హాజరయ్యారు.కన్నాల మజీద్ లో ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా సీనియర్ నాయకులు ఖాళీకు సెట్ ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చాంద్ పాష కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డిష్ కధీర్ అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు. రంజాన్ నెల పవిత్ర మాసమని సోదర భావాన్ని పెంచుతాదని మనోహర్ రెడ్డి అన్నారు. ముస్లిం సోదరులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు అని పేర్కొన్నారు.

## నూతన ఆలయ కమిటీ ఎన్నిక



**చురకలు విలేకరి,మెట్ పల్లి రూరల్, మార్చి16 :** మండలంలోని ఆత్మకూర్ గ్రామ శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ కమిటిను సోమవారం ఎన్ను కున్నారు.ఈ మేరకు ఇటీవలే నూతన చైర్మన్‌గా మెడిచేల్మెల రవి ఎన్నికవగా వైస్ చైర్మన్ సుక్క సాగర్ క్యాషియర్ మొండి భూమేష్ తో పాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.రానున్న శ్రీ రామనవమి ఉత్సవానికి పనులు ప్రారంభించగా ఆలయ అభివృద్ధికై తమ వంతు కృషి చేస్తామన్నారు.

## హుజురాబాద్లో...స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్



**చురకలు ప్రతినిధి,హుజురాబాద్,మార్చి 16 :** హుజురాబాద్ ప్రభుత్వ హై స్కూల్ మైదానంలో సోమవారం ప్రతిష్టాత్మక ప్రభుత్వ స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశానికి ఎంపికలు జరిగాయి.ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలను మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ ప్రారంభించారు స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశం కోసం 7రకాల ఈవెంట్లు నిర్వహించారు.ఈ ఎంపికకు బాలికలు 25 మంది, బాలురు 15 మంది పాల్గొన్నారు.ఇందులో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన వారిని జిల్లా స్థాయికి ఎంపీక చేయనున్నట్లు ఎంఈఓ శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సమ్మిరెడ్డి,ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు డిఎం శోభారాణి, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ చిరుత శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్లు రేణుక,పి.రాజు,టీ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

## పథకాలు అమలులో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 16 :** పథకాలు అమల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బిజెపి పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు మచ్చగిరి రాము అన్నారు.బిజెపి మండల శాఖ అధ్యక్షుడు కొయ్యడ సతీష్ ఆధ్వర్యంలో తహసిల్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.రాష్ట్ర పార్టీ మరియు మంథని బీజేపీ నియోజక వర్గ ఇన్చార్జి పెద్దపల్లి మాజీ అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు కమాన్ పూర్ తహసిల్దార్ కార్యాలయం వద్ద ఆర్ఐ స్రవంతికి, జూనియర్ అసిస్టెంట్ సముద్రాల కిరణ్ కుమార్ లకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన రెండు సంవత్సరాల నర లో 2023 ఎలక్షన్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు 420 హామీల పేరుతో ప్రజల్లోకి వెళ్లి ఓట్లు అడిగి ప్రభుత్వాన్ని ఏర్పరిచి ఎన్నికల వాగ్దానంలో ఇస్తానన్న హామీలను విస్మరించడం చాలా బాధాకరం రైతు బంధు ఇప్పటివరకు 3పంటలు పోయిన రైతుబంధు వేయకపోవడం రైతులకు బోనస్ డబ్బులు వేయకపోవడంరైతు లకు రుణమాఫీ చేస్తానని చేయకపోవడం.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తానని హామీ ఇచ్చిహామీని తుంగల తొక్కేయడం వృద్ధుల వికలాంగులకు పింఛన్లు పెంచుతా అని ఇప్పటివరకు పెంచకపోవడం బాధాకరం ఇప్పటికైనా ప్రభుత్వం అర్హులైన అందరికీ ఫలాలు అందించకపోతే రానున్న రోజుల్లో బిజెపి పార్టీ పక్షాన ఆందోళనలు చేపట్టడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కొయ్యడ సతీష్ యాదవ్ పెద్దపెల్లి జిల్లా ఉపాధ్యక్షులు మచ్చ గిరి రాము సీనియర్ నాయకులు మట్ట శంకర్ జంగాపల్లి అజయ్ బర్ల సదానందం మట్ట మల్లేష్ రామస్వామిపిల్లి చంద్రయ్య మండల సంతోష్ ఇరువురాళ్ల బాను బుట్టి మహేందర్ పాల్గొనడం జరిగింది.

# కార్యకర్తలను నిర్మాణం చేసిన పార్టీ బిజెపి

**-ఈనాడు అధికారానికి పునాది కార్యకర్తలే అలాంటి కార్యకర్తలను అవమానించడం అర్వింద్ కు తగదు**

**-బిజెపి రాష్ట్ర నాయకులు ముదుగంటి రవీందర్ రెడ్డి**



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 16 :** కార్యకర్తలను నిర్మాణం చేసిన పార్టీ బిజెపి అని,అలాంటి కార్యకర్తలను విస్మరించడం,అణచివేసే ప్రయత్నం ఎంపీ అర్వింద్‌కు తగదని బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు ముదుగంటి రవీందర్‌రెడ్డి హెచ్చరించారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ అర్వింద్‌కు ఆదర్శం తన తండ్రి అని,అలాంటి వ్యక్తికీ కార్యకర్తలు ఆదర్శం ఎట్లా అవుతారని ఆయన ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీలో అన్నీ పదవులు అనుభవించి, పార్టీ ఓడిపోగానే బిఆర్‌ఎస్‌లో చేరిన చరిత్ర మీ నాన్నదనే విషయాన్ని అర్వింద్ మర్చిపోవద్దన్నారు. అవకాశాల కోసం అన్ని ఇచ్చిన పార్టీని మారిన మీ నాన్నను,మిమ్మల్ని చూసి బిజెపి కార్యకర్తలు నేర్చుకోవాల అని ఆగ్రహం వ్యక్తం చేశారు.సిద్ధంతం కోసం ప్రాణ త్యాగాలు చేసిన రామన్న,గోపన్న, జితేందర్ రెడ్డి,మధుసూదన్ గౌడ తమకూ ఆదర్శం అన్నారు.రెండు సార్లు మీ నాన్న ధర్మపురి శ్రీనివాస్‌ని ఓడగొట్టరనే ఈర్ష్యతోనే మాజీ ఎమ్మెల్యే యేండల లక్ష్మి నారాయణను పక్కన పెట్టింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు.అర్వింద్ వచ్చాక పార్టీ నిర్మాణం జరగలేదని,1999,2005లోనే మున్సిపల్ చైర్మన్‌లను గెలిచి,ఎమ్మెల్యే యేండల లక్ష్మీనారాయణను గెలిపించిన చరిత్ర బిజెపిది అని అర్వింద్ గుర్తుంచుకోవాలన్నారు.మెట్‌పెల్లి, రాయికల్‌లో మెజార్టీ స్థానాలు బిజెపి గెలిస్తే ఎందుకు పార్టీకి చైర్మన్ పీఠం దక్కేలా ప్రయత్నం చెయ్యలేదో పార్టీకి,క్యాడర్‌కు,ప్రజలకు అర్వింద్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.2020 మున్సిపల్ ఎన్నికల్లో జగిత్యాలలో అంకుల్ ఆనందం కోసం మున్సిపల్‌ను బిజెపి వశంకాకుండా తాకట్టు పెట్టిన విషయం ఎంపీ అర్వింద్ గుర్తు తెచ్చుకోవాలని హితవు పలికారు.నిజాయితీ గురించి, సిద్ధాంతం గురించి మాట్లాడే నైతికత అర్వింద్ కు లేదని, ఆయన డిక్టేటర్ లా ఫీల్ అవడం సబబు కాదన్నారు.నా గురించి,నా ఫ్యామిలీ చరిత్ర గురించి మాట్లాడే స్థాయి అర్వింద్‌కు లేదని గమనించల న్నారు.నేను ఎన్నికల్లో పోటీ చేసిన సమయంలో ఓట్లు రాలేదని ఎంపీ విమర్శించడం విడ్డురం అని,ఆ ఎన్ని కల్లో ఒక్క రాజాసింగ్ మినహా ఎవరు గెలవలేదని గుర్తుంచుకోవాలన్నారు. కోరుట్ల లో బిజెపి కీ ఓటు బ్యాంకు ఉందని అక్కడ పోటీ చేసి,ఎందుకు ఓడిపోయావ్ అనే విషయంపై సమాధానం చెప్పి,తర్వాత తన గురించి మాట్లాడాలని రవీందర్ రెడ్డి హెచ్చరించారు.మొన్నటి ఎన్నికల్లో వచ్చిన ఓట్లు ప్రత్యేక పరిస్థితి తో పాటు పార్టీ గ్రాఫ్, మోదీ చరిష్మా తప్ప నువ్వు చేసింది ఏమి లేదని గ్రహించాలని సూచించారు. రాష్ట్ర అధ్యక్షులు రాం చందర్ రావు గారిని విమర్శిస్తావా? ఆయన చరిత్ర నీకూ తెలుసా,స్థాయి తెలుసుకోకుండా మాట్లాడ్డం అహంకార పూరిత ధోరణికి నిదర్శనం అన్నారు. పార్టీకోసం పని చేసి ఎంపీగా నీ గెలుపులో కీలకపత్ర పోషించిన మమ్మల్ని అణగాదొక్కే ప్రయత్నం చెయ్యడం మానుకోవాలని ఆయన హితవు పలికారు.కార్యకర్తలు అధైర్యపడొద్దని, అందరం కలిసి పార్టీని నిలబెట్టుకోవాల్సిన అవసరం ఎంతయినా ఉందన్నారు.మన మౌనం వల్ల పార్టీకి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని కార్యకర్తలు గమనించాలని విజ్ఞప్తి చేశారు. తాము పార్టీలోనే ఉన్నామని, ఉంటామని తమ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాం చందర్ రావు నాయకత్వం లో పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తామని రవీందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశం లో బిజెపి సీనియర్ నాయకులు ఏసీఎస్.రాజు, లింగంపెట శ్రీనివాస్, కౌన్సిలర్ అరవ లక్ష్మి, చీటీ శ్రీనివాస్ రావు, ఆంకర్ సుధాకర్, లింగ రెడ్డి, తకుర్ కిషోర్ సింగ్, గోగికర్ మహేందర్, గొడిషెల నాగరాజు, బుర్ర ప్రమోద్, కూర్మచలం సతీష్, బిట్టు తదితరులు పాల్గొన్నారు.

# వెంపేటలో దొంగల బీభత్సం



**-మూడు ఆలయాల్లో, రెండు ఇళ్లల్లో చోరీ**

**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్,మార్చి 16 :** మెట్‌పల్లి మండలం వెంపేట్ గ్రామంలో దొంగలు ఒక్కసారిగా విరుచుకుపడ్డారు.ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత దుండగులు రెచ్చిపోయి గ్రామంలోని మూడు ఆలయాలతో పాటు రెండు ఇళ్లలో భారీ దోపిడీకి పాల్పడ్డారు. ఈ ఘటనతో గ్రామస్తులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. గ్రామంలోని మూడు ప్రధాన ఆలయాల్లో చొరబడిన దొంగలు, సుమారు 9 గ్రాముల బంగారంతో పాటు హుండీలను పగులగొట్టి అందులోని నగదును అపహరించారు.కల్లెడ నరేష్,గాజంగి చిన్నభూమయ్య అనే వ్యక్తుల ఇళ్లను టార్గెట్ చేసిన దొంగలు..తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించారు.ఒకరి ఇంట్లో సుమారు 5తులాల బంగారంతో పాటు 12000 నగదు బంగారు ఆభరణాలు దోచుకెళ్లినట్లు సమాచారం. దొంగలుచాలా తెలివిగా వ్యవహరించారు.పట్టుబడకుండా ఉండేందుకు ముందుగానే సీసీ కెమెరాలను పనిచేయకుండా చేశారు.ఇంట్లో ఎవరూ లేని సమయాన్ని చూసి రెక్కీ నిర్వహించినట్లు గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.సర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్ ఇచ్చిన ఫిర్యాదు తో మెట్‌పల్లి ఎస్‌ఐ కిరణ్ కుమార్ తన సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్లూస్ టీం సహాయంతో ఆధారాలు సేకరిస్తున్నారు.ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. గ్రామంలో వరుస దొంగత నాలు జరగడంతో ప్రజలు రక్షణ కల్పించాలని పోలీసులను కోరుతున్నారు.

# బి సి గురుకుల పాఠశాలలో పోలీస్ కళాబృందంచే అవగాహన

**చురకలు,విలేఖరి,వెల్గటూర్,మార్చి 16 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం స్థంభంపల్లి (కోటిలింగాల) మహాత్మా జ్యోతి భాపూలే బీసీ గురుకుల పాఠ శాలలోస్థానిక పోలీస్ స్టేషన్ సబ్ ఇన్ స్పెక్టర్ పి, ఉదయ్ కుమార్ ఆధ్వర్యం లో కళాబృందం చేత పోలీస్ వ్యవస్థ, వ్యసనాలు,సైబర్ మోసాల పట్ల విద్యార్థులకు సోమవారం అవగాహ న కార్యక్రమం నిర్వహించారు. జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. పోలీసు చట్టాలు,షీ టీమ్,సైబర్ నేరాల పట్ల అప్రమత్తత,గంజాయి నిర్మూలన, రోడ్డు ప్రమాదాల నివారణ, విద్యార్థు ల క్రమశిక్షణ, డయల్-100 వంటి అంశాలపై,వివిధచట్టాలు, సామాజిక సమస్యలపై పాటల ద్వారా విద్యార్థులకు కళాబృందం అవగాహన కల్పించింది. అనంతరం ఎస్‌ఐ మాట్లాడు తూ నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తగా మెలగాలని సూచించారు. అలాగే మంచి చదువులు చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు.అదే విధంగా 10వ,



తరగతి విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గురుకుల ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# కేజీబీవీ, యుఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలపై నిరసన



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 16 :** కేజీబీవీ, యుఆర్‌ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలపై టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట నాయకలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తిరుక్కోవేల శ్యాంసుందర్, అంబటి భూమేశ్వర్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో 18 వేల మంది ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత సంవత్సరం ఎస్‌ఎస్సి ఉద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం 29 రోజులు నిరవధిక సమ్మె చేసిన వారి సమస్యలు పరిష్కారం కాలేదు. నూతనంగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చిందని, అదే విధంగా 29 రోజుల వేతనాన్ని కూడా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని, కానీ ఇంతవరకు ఎలాంటి హామీ నెరవేరలేదన్నారు. కేజీబీవీ, యు ఆర్ ఎస్ లో పనిచేస్తున్న ఎసీలను ప్రిన్సిపల్ గాగుర్తించాలని,పి జి సి ఆర్టి లను జేయల్ గా, సీఆర్పీలను స్కూల్ అసిస్టెంట్ గా గుర్తించి వారికి పేస్కేల్ నిర్ధారించాలని, హెల్త్ కార్డ్స్ మంజూరు చేయాలని, పిఆర్ సి కమిటీ నివేదిక సూచనలకు అనుగుణంగా ప్రతీ సంవత్సరం వెయ్యి రూపాయలు ఇంక్రిమెంట్ మంజూరు చేయాలన్నారు. సమగ్ర శిక్షలో భాగంగా పనిచేస్తున్న ఉద్యోగులను అందర్నీ రెగ్యులర్ ఉద్యోగులుగా, ఉపాధ్యాయులగా గుర్తించి బేసిక్స్ మంజూరు చేయాలన్నారు. ఈ నెల 20 చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్, అధ్యక్షులు నారాయణ, ఫారూక్, రవి, రవీందర్ శ్యామ్ సుందర్, సురేష్, రమేష్, శ్రీ శైలం, కృష్ణ, హన్మంత్,ప్రతాప్ చారి, గణేష్, విజయ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ మాలధార విద్యార్థులకు నిఖిల్ భారత్ 'నో ఎంట్రీ'

**-మెట్‌పల్లి నిఖిల్ భారత్ స్కూల్ వద్ద ఉద్రిక్తత**




**చురకలు విలేకరి, మెట్‌పల్లి, మార్చి 16 :** పట్టణంలోని నిఖిల్ భరత్ ప్రైవేట్ పాఠశాలలో సోమవారం ఉద్రిక్తత చోటుచేసుకుంది.హనుమాన్ దీక్షలో ఉండి మాలధరించిన ఐదుగురు విద్యార్థులను పాఠశాల యాజమాన్యం లోపలికి అనుమతించకపోవడమే ఇందుకు కారణమైంది. దీక్ష పూర్తయ్యే వరకు 21రోజుల పాటు సెలవు తీసుకోవాలని యాజమాన్యం విద్యార్థుల నుంచి బలవంతంగా లీవ్ లెటర్లు రాయించుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి.విషయం తెలుసుకున్న హనుమాన్ మాలధారులు,హిందూ సంఘాల నేతలు పాఠశాల వద్దకు భారీగా చేరుకుని నిరసన తెలిపారు. యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.విద్యార్థుల మతాచారాలను గౌరవించకపోవడం రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛకు భంగం కలిగించడమేనని ఆందోళన కారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఇరు వర్గాలతో చర్చలు జరిపారు.

